# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.30.07.2017.**

## <u>శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బ్లేడ్, గంజాయి బ్యాచ్‌లపై చర్యలు</u>

***29 మంది బ్లేడ్, 34 మంది గంజాయి బ్యాచ్‌లను అదుపులోకి తీసుకున్న నగర పోలీసులు***

పగలు మరియు రాత్రి సమయాల్లో వంటరిగా వెళుతున్న వ్యక్తులను బెదిరించి దాడి చేసి వారివ వద్ద నుండి నగదు వస్తువులను లాక్కోవడం, దోపిడీకి పాల్పతూ నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటలనకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న బ్లేడ్ బ్యాచ్ మరియు గంజాయి బ్యాచ్‌లను కట్టడి చేసేందుకు నగర పోలీస్‌శాఖ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.29.7.17న విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగించడం జరిగింది. రాత్రి నుండి అర్ధరాత్రి వరకు గద్దబొమ్మ సెంటర్, రైల్వేవెస్ట్ బుకింగ్, నెహ్రూ బొమ్మ సెంటర్, శ్రీనివసమహల్, ప్రకాశం బ్యారేజ్, దుర్గాఘాట్ మరియు చిట్టినగర్ వరకు నిర్వహించిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో 29 మంది బ్లేడ్ బ్యాచ్ సభ్యులను మరియు 34 మంది గంజాయి బ్యాచ్ సభ్యులను చాకచక్యంగా అదుపులోకి తీసుకోవడం జరిగింది.

నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో అవాంఛనీయ సంఘటలనకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బ్లేడ్ బ్యాచ్ మరియు గంజాయి  బ్యాచ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

-- xx --